# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## విజయవాడ

# రేషనలైజేషన్, బదిలీల గైడ్‌లైన్స్

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యలో చేపట్టిన రేషనలైజేషన్ మరియు బదిలీలకు గైడ్‌లైన్స్ **ఆర్‌సి నం.25, తేది.03.09.2015** కమీషనర్ మరియు డైరెక్టర్ ఉత్తర్వులు విడుదల చేశారు.

1. **రేషనలైజేషన్ :**

– రేషనలైజేషన్‌లో భాగంగా 80మందిపైగా విద్యార్థులున్న ప్రాథమిక పాఠశాలలను ఆదర్శ ప్రాథమిక పాఠశాలలుగా ఏర్పాటుచేస్తారు. ఈ పాఠశాలల్లో 4/5గురు టీచర్లను కేటాయిస్తారు. 130మంది విద్యార్థులుంటే ప్రధానోపాధ్యాయుని పోస్టు కేటాయిస్తారు. ఆదర్శ ప్రాథమిక పాఠశాలలు పోను మిగిలిన ప్రాథమిక పాఠశాలల్లో జిఓ నం.55, తేది.23.04.2011 ఉత్తర్వుల ప్రకారం రేషనలైజేషన్ చేస్తారు.

- జిఓ నం.55 ప్రకారం 19మందిలోపు ఒక టీచర్, 20–60వరకు ఇద్దరు. ఆపైన 30మందికి మరొక టీచర్ చొప్పున కేటాయిస్తారు.
- ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో రేషనలైజేషన్ ఈ విద్యా సంవత్సరానికి వాయిదా వేశారు. జిఓ 55 మరియు 61ల ప్రకారం టీచర్లు అవసరమైతే బదిలీల అనంతరం వర్క్ అడ్జస్ట్‌మెంట్ చేస్తారు.
- రేషనలైజేషన్‌లో ఆధార్ లెక్కలు ప్రకారం విద్యార్థుల సంఖ్యను లెక్కిస్తారు.
- ఎల్ఎఫ్ఎల్ పోస్టులను మొదట 130మంది విద్యార్థుల్ని పాఠశాలలకు కేటాయించి, మిగిలిన పోస్టులను జిల్లాలోని మండలాలకు సమానంగా కేటాయిస్తారు. మండలాల్లో అత్యధిక రోల్ కలిగిన పాఠశాలలకు కేటాయించాలి.

2. **కటాఫ్ డేట్ :** అన్ని విషయాల్లో కటాఫ్ డేట్ 31.08.2015గా తీసుకుంటారు.

3. **తప్పనిసరిగా బదిలీ కావల్సిన వారు :**

- ఒక పాఠశాలలో 8 సం॥లు సర్వీస్ పూర్తి చేసిన ఉపాధ్యాయులు, 5 సం॥ సర్వీస్ పూర్తిచేసిన ప్రధానోపాధ్యాయులు, రేషనలైజేషన్‌లో బదిలీ కావల్సిన ఉపాధ్యాయులు, బాలికోన్నత పాఠశాలల్లో 50 సం॥లు తక్కువ వయస్సు కలిగిన ఉపాధ్యాయులు / ప్రధానోపాధ్యాయులు తప్పనిసరిగా బదిలీలకు దరఖాస్తు చేసుకోవాలి.

4. **బదిలీ కౌన్సిలింగ్ :**

- కనీసం 2 సం॥ల సర్వీస్ పూర్తిచేసిన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు బదిలీకి దరఖాస్తు చేసుకొనుటకు అర్హులు.
- బదిలీలు వెబ్‌కౌన్సిలింగ్ ద్వారా మాత్రమే జరుగుతాయి. **cse.ap.gov.in** వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- బదిలీలు ప్రస్తుతం పనిచేస్తున్న మేనేజిమెంట్‌లో మాత్రమే జరుగుతాయి. అలాగే ఏజెన్సీ నుండి ఏజెన్సీకి, ప్లెయిన్ నుండి ప్లెయిన్‌కు మాత్రమే జరుగుతాయి.
- ఉర్దూ, తమిళం, కన్నడ, ఒరియా భాషలు చదివిన గ్రేడ్–2 ప్రధానోపాధ్యాయులకు సంబంధిత మీడియం పాఠశాలలకు ప్రిఫరెన్స్ ఇస్తారు.
- 2013లో బదిలీ అయి సబ్‌స్టిట్యూట్ లేక రిలీవ్‌కాని వారు రేషనలైజేషన్ తరువాత బదిలీ అయిన పాఠశాలల్లో ఖాళీ వుంటే వారిని చేరుటకు రిలీవ్ చేస్తారు. రేషనలైజేషన్ తర్వాత ఆ పాఠశాలల్లో ఖాళీ లేకపోయినా, సబ్‌స్టిట్యూట్ రాకపోయిన గత బదిలీ ఉత్తర్వులు రద్దు చేసి కొత్తగా దరఖాస్తు చేసుకొనుటకు అనుమతిస్తారు.

5. **పట్టణాలు / గ్రామాలు వర్గీకరణ :**

- 20% HRA గల ప్రాంతాలు కేటగిరి–1గాను, 14.5% HRA గల ప్రాంతాలు కేటగిరి–2గాను, 12% HRA గల ప్రాంతాలు కేటగిరి–3గాను, 12% HRA కలిగి రవాణా సౌకర్యంలేని ప్రాంతాలు కేటగిరి–4గాను పరిగణిస్తారు.
- జిల్లాల్లోని కేటగిరి 4 గ్రామాలను ఆయా జిల్లా కలెక్టర్లు పంచాయితీరాజ్ సూపరిండెంట్ ఇంజనీర్‌తో సంప్రదించి 8.09.2015లోగా ప్రకటిస్తారు.
- గ్రామాలుగాని, పట్టణాలుగాని ఒక కేటగిరి నుండి మరొక కేటగిరికి మారినచో ఆయా కాలాలకు ఎన్‌టైటిల్మెంట్ పాయింట్లు లెక్కించి మొత్తంగా కేటాయిస్తారు.

6. **ఎన్‌టైటిల్మెంట్ పాయింట్లు :**

- ఇంగ్లీషు మీడియంకు ఆప్షన్ ఇవ్వడాన్ని, ఫిజిక్స్ టీచర్లను గణితం టీచర్లుగా ఆప్షన్ ఇవ్వడాన్ని, కష్టతరమైన ప్రాంతాలకు ఆప్షన్ ఇవ్వడాన్ని ఈ సంవత్సరం వాయిదావేశారు. వచ్చే సంవత్సరం రేషనలైజేషన్‌లో వారిని కేటాయిస్తారు.

- క్రమశిక్షణా చర్యలకు గురైనవారిలో మేజర్ పెనాల్టీ విధించబడిన వారికి 5 మైనస్‌పాయింట్లు, మైనర్ పెనాల్టీ విధించబడిన వారికి 3 మైనస్ పాయింట్లు ఇస్తారు.
- ఎస్ఎస్‌సి పబ్లిక్ పరీక్షలలో 30%లోపు ఉత్తీర్ణత కల్గిన పాఠశాలల ఉపాధ్యాయులందరికీ 5 మైనస్‌పాయింట్లు ఇచ్చే అంశాన్ని తొలగించారు. అయితే సంబంధిత సబ్జెక్టులో 30%కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులు / ప్రధానోపాధ్యాయులకు 5 మైనస్‌పాయింట్లు ఇచ్చే అంశాన్ని మాత్రం కొనసాగిస్తారు.
- సంస్థాగతంగాను, వ్యక్తిగతంగాను ఇచ్చే పెర్‌ఫార్మెన్స్ పాయింట్లు గడిచిన 2 సంవత్సరాలకు లెక్కించాలి. వీటిని సంబంధిత ప్రధానోపాధ్యాయులు ధృవీకరించాలి. దానిని MEO / DyEO కౌంటర్‌సైన్ చేయాలి. ఇచ్చిన వివరాలను డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ నుండి ఎస్ఎస్‌సి రిజల్ట్సు, SCERT నుండి ఏప్రిల్ 2015లో నిర్వహించిన Annual Assessment Survey, NIC నుండి చైల్డ్ ఇన్ఫో వివరాలను బట్టి క్రాస్‌చెక్ చేస్తారు.
- భారత ప్రభుత్వంగాని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంగాని ఇచ్చిన అవార్డులని పాయింట్లు కేటాయించడానికి పరిగణిస్తారు.
- ఒకేవిధమైన పాయింట్లు వచ్చినప్పుడు Inter-se-seniority ఆధారంగా సీనియార్టీ జాబితాలో పెడతారు.

7. **ప్రిఫరెన్షియల్ కేటగిరీలు :**
- అనారోగ్యం కారణాలతో బదిలీ కోరేవారు జిల్లా మెడికల్ బోర్డు లేదా రాష్ట్ర మెడికల్ బోర్డు యిచ్చిన సర్టిఫికెట్లను మాత్రమే జత చేయాలి.
- సెప్టెంబర్ 8,9 తేదీల్లో కలెక్టర్‌చే నియమించినబడిన మెడికల్ బోర్డు ఎదుట హాజరై ధృవీకరణ పత్రాలు పొందవచ్చు.
- ఈ విద్యా సంవత్సరంలో ఉన్నత పాఠశాలల్లో రేషనలైజేషన్ జరపరు.
- వెన్నుముకకు సర్జరీ చేయించుకున్న వారికి, రక్తకణాలు తగ్గినవారికి ప్రకటించిన ప్రిఫరెన్స్ తొలగించారు.

8. **స్పెషల్ పాయింట్లు :**
- జాయింట్‌స్టాఫ్ కౌన్సిల్లో సభ్యత్వం కలిగి ఆన్‌డ్యూటీ సౌకర్యం వున్న ఉపాధ్యాయ సంఘం జిల్లా / రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులుకు మాత్రమే పాయింట్లు కేటాయిస్తారు.
- పైవారికి తప్ప మిగిలిన వారికి ఎనిమిది సంవత్సరాలకి ఒకసారి మాత్రమే అవకాశం ఇస్తారు.
- ప్రధానోపాధ్యాయులకు 5 సం॥ల సర్వీస్‌కు తప్పనిసరిగా బదిలీ కావలసి ఉన్నందున స్పెషల్ పాయింట్లు ఇచ్చే పీరియడ్ 5 సం॥లకు కుదించారు.

9. **ఖాళీల ప్రకటన :**
- 31.08.2015 నాటికి సెలవులో ఉన్న వారి ఖాళీలు మినహా ఆదర్శ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు కాని ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తికనుగుణంగా ఖాళీలను ప్రకటిస్తారు.
- ఒక సంవత్సరం పైగా అనధికారిక సెలవులో ఉన్నవారి పోస్టులు ఖాళీగా చూపుతారు.
- రేషనలైజేషన్ తర్వాత ఉత్పన్నమైన ఖాళీలు.
- తప్పనిసరి బదిలీలవల్ల ఏర్పడిన ఖాళీలు.
- కౌన్సిలింగ్ సందర్భంగా ఏర్పడిన ఖాళీలు.

  70:30 నిష్పత్తిలో ప్రమోషన్‌కు, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు ఈ ఖాళీలు ఉంటాయి.

10. **రేషనలైజేషన్ / బదిలీ కౌన్సిలింగ్ :**
- ఇప్పటికే ప్రకటించిన బదిలీల షెడ్యూల్‌కనుగుణంగా కౌన్సిలింగ్ నిర్వహిస్తారు.

11. **రిలీవింగులు / జాయినింగు :**
- బదిలీల ఉత్తర్వులు అందిన తర్వాత 7 రోజుల్లోగా రిలీవ్ కావాలి. రిలీవ్ అయిన మరుసటి రోజే చేరాలి.
- పాఠశాలల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయుల్లో సబ్‌స్టిట్యూట్ లేకుండా 50% మాత్రమే రిలీవ్ చేయాలి.
- ప్రధానోపాధ్యాయులు / ఉపాధ్యాయులు ఎట్టి పరిస్థితుల్లోనూ కంపల్సరీ వెయిటింగ్ పీరియడ్ క్లెయిమ్ చేయరాదు.

12. **అప్పీలు :**
- బదిలీలపై అప్పీల్స్ 10 రోజుల్లోగా అప్పీలేట్ అధికారులకు పంపాలి. వారు 15 రోజుల్లోగా సమస్య పరిష్కరించాలి.
- రేషనలైజేషన్ ద్వారా మిగిలిన ఖాళీ పోస్టులను అప్‌గ్రేడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలలకు వాస్తవంగా ఉన్నా విద్యార్థుల సంఖ్య ఆధారంగా కేటాయిస్తారు.

# ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

## విజయవాడ